ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాలలో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA
APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 35 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం 02 మార్చి 2026 పేజీలు : 04 వెల : 02

## అంగన్‌వాడీల ఆగ్రహం



ధర్నాచౌక్‌లో భారీ ధర్నా
రాత్రంతా కొనసాగిన బైఠాయింపు
చర్చలకు పిలిచేంత వరకు కొనసాగించాలని నిర్ణయం

## ఐపిఎస్ నాయక్‌పై కఠిన చర్యలొద్దు





# శాఖలన్నిటిలో ఏఐ

- పౌర సేవల సామర్థ్యం పెంచాలి..
- డ్రోన్, సీసీటీవీ, శాటిలైట్ డేటాను సమీకృతం చేయాలి
- సమస్యలపై అవగాహన కోసం కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే.
- బస్టాండ్లలో పరిశుభ్రమైన తాగునీరు
- బాణసంచా పరిశ్రమల్లో పేలుళ్లు జరక్కుండా చూడాలి
- శివకాశీ తరహాలో రక్షణ చర్యలను ఇక్కడా చేపట్టాలి
- కొత్త సమాచారం కోసమే సర్వేలు నిర్వహించాలి
- ఈ నెల నుంచి సంతృప్త స్థాయి 80-90 శాతం తగ్గకుండా చూడాలి
- అవినీతి మరకలేని వారికే రిజిస్ట్రార్లుగా బాధ్యతలు
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ కృత్రిమ మేధ (ఏఐ) అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. తద్వారా పౌరసేవల్లో సామర్థ్యం పెంచుకోవాలని సూచించారు. డ్రోన్, సీసీకెమెరా, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసుకుని వినియోగించుకునే యంత్రాంగాన్ని అమల్లోకి తేవాలన్నారు. పౌర సమస్యలపై అవగాహన కోసం క్షేత్ర స్థాయి పర్యటనలు జరపాలని మరోసారి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, ప్రజల్లో సంతృప్త స్థాయిపై ప్రభుత్వ శాఖాధిపతులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఉత్తమ సేవలందించేందుకు, పనితీరును మెరుగుపరచుకోవడానికి అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తుండాలన్నారు. రాష్ట్రంలో ప్రమాదాలు, దుర్ఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు మళ్లీ జరక్కుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. తమిళనాడులోని శివకాశిలో అమలు చేస్తున్న భద్రత, రక్షణ చర్యలను రాష్ట్రంలోనూ కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. 'ఆర్టీసీ బస్సులు బాగున్నా.. వేసవి రానున్న నేపథ్యంలో బస్‌స్టేషన్లలో సేవలు మెరుగుపరచాలి.

## నేడు కలెక్టర్ల సదస్సు

- ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమమే ప్రధాన ఎజెండా
- జనగణన--2027 నిర్వహణ, భూసేకరణ అంశాలు
- ఐఏఎస్‌ల పనితీరును ప్రత్యేకంగా సమీక్షించనున్న సీఎం



## తప్పు చేయను! తలొగ్గను!

- మోదీ తప్పులు చేశాడు కాబట్టే అమెరికాకు లొంగిపోయాడు
- విద్వేషంతో మళ్లీ గెలవాలని బీజేపీ చూస్తోంది
- డీసీసీ అధ్యక్షుల సమావేశంలో రాహుల్





# మీరు ప్రధాని కావాలి!

- దేశం కోసం ఈ ప్రతిపాదనకు ఓకే చెప్పండి
- రాహుల్‌గాంధీని కోరిన సీఎం రేవంత్
- సానుకూలంగా స్పందించిన రాహుల్
- మోదీపై యుద్ధానికి సిద్ధమంటూ ప్రకటన
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డీసీసీ అధ్యక్షులతో సమావేశంలో ఆసక్తికర పరిణామం
- చప్పట్లతో మార్మోగిన సమావేశ మందిరం
- రేవంత్ శక్తిమంతుడంటూ రాహుల్ ప్రశంస
- బీసీ రిజర్వేషన్‌పై ప్రైవేటు బిల్లుకు సుముఖం

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థిని తానేనన్న సంకేతాన్ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఇచ్చారు. దేశం కోసం రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని, ప్రధాని అభ్యర్థి బాధ్యతలు తీసుకునేందుకు ఆయన అంగీకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో సోమవారం జరిగిన డీసీసీ అధ్యక్షుల శిక్షణా కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఇది తాను ఒక ముఖ్యమంత్రిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కోరుతున్నానని అన్నారు. రాహుల్‌గాంధీ అంగీకరిస్తే ఆయన్ను ప్రధానిని చేసేందుకు బరాబర్ నిలిచి పోరాడతామని చెప్పారు. డీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రితో శృతి కలిపారు. రేవంత్ ప్రతిపాదనను సానుకూలంగా తీసుకున్న రాహుల్‌గాంధీ.. మోదీపై యుద్ధానికి తాను సిద్ధమని ప్రకటించారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో తానే ప్రధాని అభ్యర్థినన్న సంకేతాన్ని రాహుల్‌గాంధీ తొలిసారిగా ఇచ్చారు. రాహుల్ స్పందనతో సమావేశ మందిరం చప్పట్లతో దద్దరిల్లిపోయింది. ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షులతో రాహుల్‌గాంధీ మాటామంతీ కార్యక్రమానికి ముగింపుగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. దేశం కోసం రాహుల్‌గాంధీ ప్రధాని కావాల్సిందేనన్నారు. ఆయన కుటుంబంలో ముత్తాత నెహ్రూ, నానమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీలు ప్రధానులుగా చేశారని గుర్తు చేసుకున్నారు.

## ఇస్రో ప్రయోగాలకు 3 నెలల పాటు బ్రేక్!

- వరుసగా రెండు పీఎస్ఎల్వీ ప్రయోగాలు విఫలం
- రెండింటికీ మూడో దశలోనే లెత్తిన సాంకేతిక లోపం
- దీనిపై విచారణకు కమిటీ వేసిన కేంద్రం
- షార్‌లో విచారిస్తున్న కమిటీ



# అంగన్‌వాడీల ఆగ్రహం

వేతనాల పెంపుతో పాటు, పలు ఇతర డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు విజయవాడలో కదం తొక్కారు. మూడు సంఘాల పిలుపు మేరకు విజయవాడలో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు సోమవారం వేలాదిగా విజయవాడకు తరలివచ్చారు. వీరిని అడ్డుకోవడానికి ఎక్కడికక్కడ రాష్ట్రప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో విజయవాడలోని ధర్నా చౌక్‌కు వచ్చిపోయే రహదారులు అంగన్‌వాడీ కార్యకర్తలతో నిండిపో యాయి. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి), ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) పిలుపుమేరకు భారీగా తరలిరావడంతో సాంబమూర్తి రోడ్‌లో ట్రాఫిక్‌ను పోలీసులు మళ్లించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీల నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. సాయంత్రమైనా ప్రభుత్వం నుండి స్పందన రాకపోవడంతో రాత్రికి కూడా ఆందోళన కొనసాగించాలని సంఘాలు నిర్ణయించాయి. దీంతో అంగన్‌వాడీల బైఠాయింపు రాత్రంతా కొనసాగింది. ప్రభుత్వం స్పందించి, చర్చలకు పిలిచి, సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళనను కొనసాగిస్తామని నేతలు ప్రకటించారు. అంతకుముందు మహాధర్నాలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగ రావు మాట్లాడుతూ, ప్రస్తుతం అంగన్‌వాడీలు 11వేలు జీతం పొందుతున్నారంటే గతంలో చేసిన పోరాటాల ఫలితమేనన్నారు. గ్రాట్యుటీ విధానం సక్రమంగా, అర్హులందరికీ వర్తించే విధంగా లేదన్నారు. ఎమ్మెల్యేలు వారి జీతాలను 30 శాతం పెంచుకున్నారని చెప్పారు. అంగన్వాడీల వేతనాలు పెంచేందుకు ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ, జీతాలు పెంచేవరకూ విజయవాడ నుంచి వెనక్కి వెళ్లేది లేదన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి ఇంటికి వెళ్లేందుకైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. గత నెల 23వ తేదీన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి చర్చలకు పిలిచారని తెలిపారు. జీతాలు పెంపు గురించి ప్రస్తావించగా ఆ ఒక్క అంశం మాత్రం అడగవద్దని, ఆందోళనలు చేయకూడదని చెప్పారన్నారు.. తమిళనాడు రాష్ట్రంలో అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. కర్ణాటక, కేరళ, హర్యానాలోను రాష్ట్రంలో కంటే అధికంగా వేతనాలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. దాదాపుగా దక్షిణాది రాష్ట్రాలన్నింటిలోను ఇదే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో మాత్రం అంగన్వాడీలకు వేతనాలు పెంచేందుకు ప్రభుత్వం ఎందుకు ఇబ్బందులు సృష్టిస్తుందని ప్రశ్నించారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినట్లు ప్రభుత్వ వెబ్‌సైట్‌లలో నమోదు చేశారు కాబట్టి ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చాలన్నారు. అప్పటి వరకూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింజేయాలని కోరారు. ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఆర్ జ్యోతి మాట్లాడుతూ, కనీస వేతనాలు అమలు, ఇతర సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, కార్యదర్శి కె.ధనలక్ష్మి, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్, ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ప్రసాద్, అధ్యక్షులు కె.పోలారి, రాష్ట్ర నాయకులు హరికృష్ణ తదితరులు ప్రసంగించారు.

# ఐపిఎస్ నాయక్‌పై కఠిన చర్యలొద్దు

**హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు**

అమరావతి : డిప్యూటీ స్పీకరు కె రఘురామ కృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ చేశారంటూ గుంటూరు, నగరపాలెం పోలీసులు నమోదు చేసిన కేసులో బీహార్ కేడర్ ఐపిఎస్ అధికారి మేఘావత్ సునీల్ కుమార్ నాయక్‌కు హైకోర్టులో వెసులుబాటు లభించింది. నాయక్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. చట్టానికి లోబడే దర్యాప్తు చేయాలని పోలీసులకు, దర్యాప్తునకు సహకరించాలని నాయక్‌ను ఆదేశించింది. రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 లోపు దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలని నాయక్‌ను ఆదేశించింది. విచారణను ఈ నెల 9కి వాయిదా వేస్తూ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప సోమవారం మధ్యంతర ఆదేశాలిచ్చారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ సునీల్ కుమార్ నాయక్ వేసిన పిటిషన్‌పై విచారణ పూర్తయ్యే వరకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని సీనియర్ న్యాయవాది కె పరమేశ్వర్ వాదించారు. రఘురామ కృష్ణరాజు 2024లో ఫిర్యాదు చేసినప్పుడు పిటిషనరు నిందితుడిగా లేరని, ప్రభుత్వం మారాక 7వ నిందితుడిగా చేర్చారని చెప్పారు. పోలీసుల తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, సిద్దార్థ్ అగర్వాల్ వాదిస్తూ, నాయక్‌ను పోలీసులు అరెస్టు చేసి బీహార్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారని చెప్పారు. కాబట్టి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ అవసరం లేదన్నారు. సాక్షులను ప్రభావితం చేసే స్థాయి అధికారని, ఎలాంటి రక్షణ కల్పించొద్దని కోరారు. వాదనల తర్వాత హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# నేడు కలెక్టర్ల సదస్సు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్లతో సదస్సు నిర్వహించనున్నారు. సచివాలయంలోని ఏడో అంతస్తులో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6 వరకు సుదీర్ఘంగా ఈ సమావేశం జరగనుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు స్వాగతోపన్యాసంతో సదస్సు ప్రారంభం కానుంది. అనంతరం 9.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు జనగణన--2027 తొలి విడత కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 మధ్య చేపట్టే రాష్ట్రంలో గృహాల గణన నిర్వహణపై రాష్ట్ర జనగణన అధికారి కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసిన 34 ప్రశ్నలతో గృహాల గణన నిర్వహణకు 89వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకోవాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

భోజన విరామం అనంతరం 1.45 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు, అన్ని శాఖల కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లతో ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించనున్నారు. 2 నుంచి 2.30 గంటల వరకు 'ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక'కార్యక్రమం నిర్వహణపై ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఆధ్వర్యంలో కలెక్టర్లకు దిశానిర్దేశం చేయనున్నారు. 2.30 నుంచి 4 గంటల మధ్య 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై పురపాలక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, వైద్యారోగ్య, విద్య, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో కలెక్టర్లకు సూచనలు జారీ చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుదల కోసం పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల కొనసాగింపుపై నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ అనుమతుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలను కలెక్టర్లకు నిర్దేశించనున్నారు. నీటిపారుదల, రోడ్లు, భవనాలు, రవాణా, అటవీ, రెవెన్యూ, ఐటీ, పరిశ్రమలు, టీజీఐఐసీ విభాగాల ఉన్నతాధికారులు కలెక్టర్లకు అవగాహన కలి?పంచనున్నారు. చివరకు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు రేవంత్ కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడనున్నారు. జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల కార్యదర్శుల పనితీరును ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించి దిద్దుబాటుకు తీసుకోవాల్సిన చర్యలను నిర్దేశించనున్నట్టు తెలిసింది.

# ఇస్రో ప్రయోగాలకు 3 నెలల పాటు బ్రేక్!

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) రూపొందించిన పీఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగాల్లో..ఒకే రకమైన సాంకేతిక లోపంతో రెండు ప్రయోగాలు విఫలం కావడంతో 3 నెలల పాటు ప్రయోగాలకు ఇస్రో బ్రేక్ వేసింది. గతేడాది మే నెలలో పీఎస్ఎల్‌వీ సీ61, ఈ ఏడాది జనవరిలో పీఎస్ఎల్‌వీ సీ62 రాకెట్‌లు విఫలమైన తరువాత మళ్లీ ప్రయోగాల జోలికి పోలేదు. ఈ రెండు రాకెట్లు ఒకే తరహా సాంకేతికపరమైన లోపంతో విఫలమయ్యాయి. పీఎస్ఎల్‌వీ సీ61 ప్రయోగం విఫలమైనప్పుడు శాస్త్రవేత్తలు ఏమరుపాటుగానే ఉండిపోయారు. అదే తరహాలోనే మరో ప్రయోగం కూడా విఫలం కావడంతో కేంద్రం తీవ్రంగా పరిగణించి విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇటీవల శ్రీహరికోటలో విచారణ జరిపింది. రెండు రాకెట్లకు మూడో దశలోనే సాంకేతిక లోపం తలెత్తింది. మూడో దశ అంటే ఘన ఇంధన దశ. ఘన ఇంధన మోటార్‌లు షార్ కేంద్రంలోనే తయారు చేస్తారు. అందుకే ఈ కమిటీ సాలిడ్ మోటార్ దశలోనే ఎందుకు ఇబ్బంది వచ్?చందనే దానిపై తనిఖీలు చేపట్టి దానికి సంబంధించిన ఇంజినీర్లను విచారించింది. ఇలా అన్ని సెంటర్లకు కమిటీ వెళ్లి విచారిస్తుంది. దీంతో 3 నెలల పాటు ప్రయోగాలు ఉండకపోవచ్చునని షార్ వర్గాల సమాచారం. దీంతో ఈ ఏడాది అనుకున్న గగన్‌యాన్ ప్రాజెక్టు ప్రయోగాలు కూడా ఆలస్యమయ్యే అవకాశముంది. చంద్రయాన్--4 ప్రయోగం కూడా కొంత ఆలస్యం కావచ్చునే చర్చ ఇస్రో వర్గాల్లో నడుస్తోంది.

# శాఖలన్నిటిలో ఏఐ

ముఖ్యంగా తాగునీటి సౌకర్యం పెంచాలి. మరుగుదొడ్లనూ మెరుగుపరచాలి. ప్రయాణికులకు పరిశుభ్రమైన తాగునీరందించాలి. వారు గమ్యస్థానాలకు సురక్షితంగా, సౌకర్యవంతంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలి. పింఛన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తకుండా స్వర్ణ గ్రామాలు/ స్వర్ణవార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం కాకుండా కొత్త సమాచారం కోసమే సర్వేలు నిర్వహించాలి. ఒకేరకమైన సమాచారం కోసం ప్రజలను పదేపదే ఇబ్బందికి గురి చేయొద్దు. ప్రభుత్వ సేవలను సమర్థంగా అందించాలి. జనంలో సంతృప్త స్థాయి ఈ నెల నుంచి కనీసం 80 శాతం నుంచి 90 తగ్గకుండా ఉండాలి. అవినీతికి తావులేకుండా రాష్ట్రంలోని 295 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి మరకలేని, నిజాయితీ కలిగిన అధికారులను నియమించాలి' అని నిర్దేశించారు. వాట్సాప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేశామని, ప్రభుత్వ సేవలను 953కు పెంచామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

# తప్పు చేయను! తలొగ్గను!

తప్పులు చేసిన వాడే భయానికి లొంగిపోతాడని, ప్రధాని మోదీ అనేక తప్పులు.. చీకటి ఒప్పందాలు చేసుకున్నాడు కాబట్టే ఆ భయానికి అగ్రరాజ్యం అమెరికాకు లొంగిపోయారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. మోదీ-అదానీల చీకటి ఒప్పందాలకు సంబంధించిన వివరాలు అన్నీ అమెరికా వద్ద ఉన్నాయని చెప్పారు. అమెరికాకు మోదీ లొంగిపోయారు కాబట్టే.. తక్కువ ధరకు చమురు అమ్మడానికి రష్యా ముందుకు వచ్చినా తీసుకోవట్లేదన్నారు. తాను ఇంతవరకు ఎలాంటి తప్పూ చేయలేదని, ఎవరికీ భయపడేదీ, లొంగిపోయేదీ లేదన్నారు. వికారాబాద్‌లోని అనంతగిరి హిల్స్‌లో జరిగిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో రాహుల్‌గాంధీ మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ అంశాల్లో బీజేపీ చేస్తున్న తప్పులు, వాటి పట్ల కాంగ్రెస్ వైఖరిని పార్టీ నేతలకు వివరించారు. హింస, మతోన్మాదం బీజేపీ విధానమైతే అహింస, గాం?ధేయవాదం కాంగ్రెస్ విధానమని చెప్పారు. బీజేపీ ఎప్పుడూ ధనికులు, ఉన్నవారి పక్షాన నిలబడుతుందని ఆరోపించారు. అదానీ, అంబానీలకు అండగా నిలబడిన మోదీ వారికి రూ.లక్షల కోట్లు దోచి పెట్టారని అన్నారు. ఆ డబ్బుతోనే వివిధ రాష్ట్రాల్లో బీజేపీయేతర ప్రభుత్వాలను కూలగొడుతున్నారని ఆరోపించారు. దేశం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన చట్టాలు, నాయకులు చేసిన త్యాగాలను రాహుల్‌గాంధీ వివరించారు. డీసీసీ అధ్యక్షులూ పార్టీ సైద్ధాంతికతను అలవరుచుకుని పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిభను నిరూపించుకుంటే డీసీసీ అధ్యక్షుల ఇళ్ల వద్దకే ఎమ్మెల్యే టిక్కెట్లు వస్తాయని హామీఇచ్చారు. ప్రజలకు పార్టీ, పార్టీకి ప్రజలూ బలం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలపైన పోరాటాలు చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ గుర్తు అభయముద్ర అని, ప్రపంచంలోని అన్ని మతాల చిహ్నం కూడా అభయముద్రేనని ప్రస్తావించారు.పార్టీలో మహిళలను గౌరవించాలని, వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. డీసీసీ అధ్యక్షులు పార్టీ బలోపేతం, ప్రజల కోసం పని చేయాలని, వారి భవిష్యత్తును తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు. బాగా పనిచేస్తే ఏ స్థాయికైనా ఎదిగే అవకాశం ఉంటుందని చెప్పారు. డీసీసీ అధ్యక్ష పదవిని ఒక బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. ప్రజల మధ్య ద్వేషం, విభేధాలు సృష్టించి ఎలాగైనా అధికారంలోకి రావాలని బీజేపీ చూస్తోందని, అప్రమత్తంగా ఉండి ఆ పార్టీ ఆగడాలను అడ్డుకుని దేశాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలా30 గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకమవుతామని, డీసీసీ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేస్తామని, బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెండు నెలల్లో కమిటీల ఏర్పాటును పూర్తి చేస్తామని డీసీసీ అధ్యక్షులు రాహుల్‌కు చెప్పారు. టీపీసీసీ చీఫ్ మహ్?షకుమార్‌గౌడ్ మాట్లాడుతూ, పంచాయతీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని, డీసీసీల నియామకంలోనూ బీసీలకు ప్రాధాన్యత ఇచ్చామని ప్రస్తావించారు. కాగా, ఏపీలో పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ఏంచేయాలంటూ రాహుల్‌గాంధీ ఏపీసీసీ పీఏసీ సభ్యులను అడిగారు. మాజీ మంత్రి కమలమ్మ మాట్లాడుతూ పార్టీ కోసం మొదటి నుంచీ కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తల్ని గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాగా, భోజన విరామానికి ముందు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులు, వారి కుటుంబాలతో రాహుల్‌గాంధీ ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమం తర్వాత భోజన విరామం.. అనంతరం డీసీసీ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. నాయకులు సాదాసీదాగా ఉంటేనే రాజకీయాల్లో నిటారుగా నిలబడతారన్న రాహుల్‌గాంధీ డీసీసీ అధ్యక్షులను నిటారుగా నిల్చోపెట్టి ఇలా ఉంటారని చూపెట్టారు.

# మీరు ప్రధాని కావాలి!

కుటుంబంలో ముగ్గురు ప్రధానులుగా చేయడంతో రాహుల్‌గాంధీకి ప్రధాని పదవిపై వ్యామోహం లేదని చెప్పారు. అత్యంత సాధారణ జీవితం గడుపుతూ, అందరితో కలిసి పోతూ రాజకీయాలు నిర్వహిస్తున్నారని అన్నారు.

దేశం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. "రాహుల్‌గాంధీ కూడా తాను ప్రధాని అయ్యేందుకు కృషి చేయాలి. దేశం కోసం ఆయన ఈ బాధ్యత తీసుకోవాలి. రాహుల్‌గాంధీ సంసిద్ధత వ్యక్తం చేయాలన్నది దేశ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల కోరిక" అంటూ రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. బాధ్యత తీసుకోవడానికి తాను సిద్ధమే అన్నట్లుగా రాహుల్ నవ్వుతూ తల ఊపారు. మోదీపై యుద్ధానికి తాను సిద్ధమని ప్రకటించారు. రేవంత్‌రెడ్డి తన ప్రసంగం కొనసాగిస్తూ, గడిచిన 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి సీఎం స్థాయికి వచ్చిన తాను ప్రజాజీవితంలో ఏనాడూ పైరవీలు చేయలేదని చెప్పారు. ప్రజా సమస్యలపై గళం విప్పుతూ, పోరాటాలు చేస్తూ ఈ స్థాయికి వచ్చానని వివరించారు. పోరాటాల సందర్భంగా తనపై కేసులు పెట్టారని, పరువు నష్టం దావాలు కూడా వేశారని చెప్పుకొచ్చారు.

**రేవంత్ శక్తివంతమైన నాయకుడు: రాహుల్**

సీఎం రేవంత్‌రెడ్డి శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారంటూ రాహుల్‌గాంధీ ప్రశంసించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తున్నారంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను డీసీసీ అధ్యక్షులు తీసుకోవాలని సూచించారు. పార్టీలో పాత, కొత్తనేతలు అంటూ లేదని, అందరూ కలిసి పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. కాగా, ప్రధాని అభ్యర్థిత్వ బాధ్యతలు తీసుకునేందుకు రాహుల్‌గాంధీ సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగానూ ఆయన పేరును ప్రతిపాదించింది కూడా రేవంత్‌రెడ్డేనంటూ పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత ఎంపికకు సంబంధించి సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చ వచ్చినప్పుడు ఆ బాధ్యతలు తీసుకోవాలంటూ రేవంత్.. రాహుల్‌ను కోరారని చెబుతున్నారు. మళ్లీ ఇప్పుడు ప్రధాని అభ్యర్థి బాధ్యతలు తీసుకోవాలంటూ రేవంత్ రాహుల్‌ను కోరడం, ఆయన సంసిద్ధత వ్యక్తం చేయడం జరిగింది.

# బాణా సంచా పేలుళ్ల ఘటనలో పెరిగిన మృతుల సంఖ్య

అమరావతి : ఏపీలోని కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో బాణా సంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న సామర్లకోటకు చెందిన దర్శిపాటి లోవరాజు, దర్శిపాటి రాజేశ్ రాత్రి మృతి చెందారు. దీంతో ఘటనలో మరణించిన వారి సంఖ్య 23కు పెరిగింది. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాణాసంచా కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో సంభవించిన భారీ పేలుడులో 21 మంది చనిపోగా మరో 15 మందికి తీవ్రంగా గాయపడ్డారు. వేట్లపాలెం, జి.మేడపాడు గ్రామాల మధ్య ఉన్న బాణాసంచా తయారీ కేంద్రంలో పేలుడు పదార్థాలు పెద్ద మొత్తంలో ఉండడంతో ప్రాణనష్టం జరిగింది. పేలుడు తీవ్రతకు సమీపంలోని పంటపొలాల్లోకి మృతదేహాలు ఎగిరిపడ్డాయి. కాగా ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం మరోసారి స్పందించారు. పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా తమిళనాడులోని శివకాశీ వెళ్లి స్టడీ చేయాలని అధికారులను ఆదేశించారు.

# విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా ముందస్తు హోలీ వేడుకలు

పొదలకూరు : విజ్ఞాన పత్రిక రిపోర్టర్ పొదలకూరు



పట్టణంలోని విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తుగా హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాం డెంట్ గంగవరపు కామాక్షి మాట్లాడుతూ హోలీ హిందువుల పండుగ అని, ఈ పండుగ పాల్గొణ మాసంలో పౌర్ణమి నాడు వస్తుందని ఆమె తెలిపారు. ఈ పండుకు ఒక సంబంధించి పురాతన కథ ప్రకారం, హిరణ్యకశిపుడనే రాక్షసుడిని శ్రీ మహావిష్ణువు నరసింహ అవతారంలో సంహరించి, తన భక్తుడైన ప్రహ్లాదుడిని రక్షించాడని, ఇందుకుగాను ప్రజలందరూ రంగులతో హోలీ పండుగను జరుపుకుంటారని ఆమె తెలియపరిచారు. దీనితోపాటు హోలీ అనేది స్నేహాన్ని, ప్రేమను,ఐక్యతను పెంపొందిస్తుందని హిందువుల నమ్మకం అని హోలీ రోజున పిల్లలు మరియు పెద్దలు అందరూ కలిసి రంగులు వేసుకుంటూ నృత్యాలు చేస్తూ సంతోషంగా గడుపుతారని ఆమె తెలిపారు. దీనిలో భాగంగా విజేత స్కూల్లో ని చిన్నారులు అంతా కలిసి చిరు చిరు బోసి నవ్వులతో, రంగులతో హోలీలను సంతోషంగా జరుపుకోవటం జరిగింది

# తిండిబోతు

ఆకలితో తిన్న ఆహారం
శరీరంలో శక్తిగా మారుతుంది
ఆకలిగా లేనప్పుడు తిన్న ఆహారం
శరీరంలో వ్యర్థాలుగా మిగులుతాయి
శరీరంలోని అవాంచిత ప్రదేశాల్లో
వ్యర్థంగా మారి రోగాలకు దారి తీస్తుంది.

వ్యర్థాల వల్ల కొత్త కొత్త రోగాలు
సంభవించే అవకాశాలున్నాయి
తిన్న ఆహారం తేలికగా
కడుపు మొత్తం నిండకుండా
ఉండేలా శ్రద్ధ వహించాలి
మూడుపూటలా గంట గంటకీ
తొరపడి తినడం వల్ల
శరీరానికి మేలు జరగదు.

ఆహారం ఎన్నిసార్లు
తినాలన్న రూల్స్ లేవులే
ఆకలికి శ్రద్ధతో తినడం
వైద్యం వేగవంతం చేస్తుంది
ఇది కొత్త వ్యాధుల నుండి
శరీరాన్ని కాపాడుతుంది
ఏదైనా సరే అతిగా తినడం వల్ల
అది అనర్ధాలకు దారి తీస్తుంది.



రచన : కె.మురళీమోహన్ రాజు
నెల్లూరు.
చరవాణి : 9866179385

# కలెక్టరేట్ కు క్యూ కట్టిన అర్జీ దారులు

**-నిన్న గడువు లాగా అర్జీలను పరిష్కరించాలి**
**- జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు**

నెల్లూరు నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంను సోమవారం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, డిప్యూటి కలక్టర్ మురళి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీధర్ రెడ్డి, డిపిఓ వసుమతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డి.డి నాగ శేఖర్, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్.యల్ .ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 06 ను అనుసరించి జిల్లాలోని అన్ని శాఖలలో అర్హత కలిగిన వారందరికీ త్వరితగతిన పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు.



అవసరమైన శాఖలలో పానల్ జాబితాలను తయారు చేసి పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని శాఖలలో ఎప్పటినుంచో సర్వీస్ లో ఉంటూ పదోన్నతులు పొందని వారు ఇంకా ఉన్నారని క్రిమినల్ కేసులు లేని శాఖ పరమైన కేసులు లేని వారందరికీ అవకాశం కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ వారి పేర్లతో వివిధ శాఖలలో మనుగడలో లేని అకౌంట్లు వివరాలను అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లను జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీల స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమములో డిప్యూటి కలెక్టర్ మురళి, డి.పి.ఓ వసుమతి, పి.డి. డి.ఆర్.డి.ఎ నాగ రాజ కుమారి, బి.సి సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.....

# పేదల సేవలో కూటమి ప్రభుత్వం

ఆత్మకూరు నియోజకవర్గంలోని చేజర్ల మండలం పెళ్లేరు పంచాయతీ లోని పుల్లనీళ్లపల్లి గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారి ఆదేశాలతో కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు గారి సూచనలతో ఈ రోజు 02/03/25 న ఎన్టీఆర్ భరోసా పెంక్షన్ ల కార్యక్రమం టీడీపీ సీనియర్ నాయకులు కొమ్మి సిద్దులు నాయుడు ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో చేజర్ల టీడీపీ పార్టీ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్,భారత్ మహాసేన నాయకులు జువ్విగుంట బాబు మరియు కూటమి నాయకులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు



# సోమశిల హై లెవెల్ కెనాల్. పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పనులు ప్రారంభించాలని బిజెపి డిమాండ్.

నెల్లూరుసిటీ.. మార్చి.. 2/(విజ్ఞాన్ పత్రిక ప్రతినిధి )....

కలెక్టర్ కార్యాలయంలో బిజెపి జనతా వారది లో బిజెపి నేతలు మిడతల రమేష్ కందికట్ల రాజేశ్వరి లు డిమాండ్ చేశారు. మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి ఆత్మకూరు నియోజకవర్గం ప్రజలు వివక్షతకు గురవుతున్నారని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత సంవత్సరం బడ్జెట్లో హై లెవెల్ భూ సేకరణకు 50 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు.. నెల్లూరు జిల్లా అధికారులు ఆరు కోట్లు మాత్రమే ఖర్చు చేయడంతో ఈ ఏడాది బడ్జెట్లో ఒక్క రూపాయి నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం కేటాయించలేదని విమర్శలు చేశారు. అధికారుల నిర్లక్ష్యం ఉదయగిరి ఆత్మకూరు ప్రజల కు శాపంగా మారిందన్నారు... మెట్ట ప్రాంత అడవులలో వర్షాభావం వలన త్రాగునీటి కోసం అడవులలో ఉండాల్సిన పులులు చిరుతలు ఎలుగుబంట్లు కోతులు రోడ్లు బాట పట్టాయని వాట్టిని సంరక్షణ చేయాలనీ అన్నారు.. పల్లెల్లోని మూగజీవాలు కు నీటి వసతి లేక గొర్రెలు మేకలు బక్క చిక్కిపోతున్నాయన్ని బర్రెలు ఆవులకు ఎండుగడ్డి లభించడం లేదని అన్నారు.. ఫ్లోరైడ్ పీడిత గ్రామాలను అభివృద్ధి చేయాలంటే సోమశిల హైలెవెల్ కెనాల్ పనులను.



పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని బిజెపి నేతలు జాయింట్ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి బిజెపి నేతలు నరాల సుబ్బారెడ్డి. మూలే బాలకృష్ణారెడ్డి. ముడమల రమేష్ రెడ్డి. ఆవుల రోశయ్య. ఏనుగు ప్రభాకర్ రెడ్డి. గడ్డం సుధాకర్ రెడ్డిలు మరియు జిల్లా రాష్ట్ర బిజెపి నేతలు పొ ట్లూరు శ్రీనివాసులు. బైరి శ్రీనివాసులు. పైడిమాని సృజన. నాగలక్ష్మి. రత్నం నాయుడు విజయశ్రీ. చింత గింజలు సుబ్రహ్మణ్యం. పూల ప్రశాంత్. రఘురామయ్య డాంగే తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : నెలవల విజయశ్రీ

**-రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఆర్డీవో**

దొరవారిసత్రం... మార్చ్. 2/ (విజ్ఞాన్ పత్రిక విలేకరి )...



మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం తొగరాముడి పంచాయతీలో సోమవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ఆర్డీవో దేవేందర్ రెడ్డి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, రైతులకు సకాలంలో విత్తనాలు, యూరియా అందించి రైతులు అభివృద్ధి చెందడంలో ప్రభుత్వ సహాయం ఎప్పటికీ ఉంటుందని, నియోజకవర్గంలో ఉన్న రెవెన్యూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి గాని, ఆర్డీవో దృష్టికి గాని తీసుకుని వెళ్లి పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో దొరవారి సత్రం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, తాసిల్దార్, ఎంపీడీవో మరియు రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# పదవ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి పాసవ్వాలి, 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

**-వార్డెన్ ల పనితీరు, హాస్టళ్లలో పారిశుద్ధ్య నిర్వహణపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో సంతృప్తి శాతం పెరగాలి**
**-మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**
**-ఉమ్మడి ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్ఇూఓఓ లతో మంత్రి డా.స్వామి సమీక్ష**

విజ్ఞాన్ దినపత్రిక ప్రకాశం జిల్లా రిపోర్టర్ మార్చి 02

పదవ తరగతి పరీక్షల్లో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ప్రతి విద్యార్థి పాసవ్వాలని అన్ని హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్-ఇూఓఓ లతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...10 పరీక్షల్లో అన్ని హాస్టళ్లలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి, అందుకనుగుణంగా యాక్షన్ ప్లాన్ రూపొందించి విద్యార్థులను సన్నద్ధం చేయాలి. విద్యార్థులకు వార్డెన్ లు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి. మెనూ, వార్డెన్ ల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ఐవిఆర్ఎస్ ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నాం. విద్యార్థుల సంతృప్తి పెంపే లక్ష్యంగా వార్డెన్ల పనితీరు, పారిశుధ్య నిర్వహణ ఉండాలి. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ప్రతిరోజు తప్పనిసరిగా మెనూ ప్రకారం భోజనం అందించాలి,



దీనిలో రాజీ పడితే ఉపేక్షించేదిలేదు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా శానిటేషన్ వర్కర్స్ నియమిస్తున్నాం. అన్ని హాస్టల్లలో ఆర్వో ప్లాంట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. పీఎం అజయ్ కింద రాష్ట్రంలో 26 నూతన హాస్టళు నిర్మిస్తున్నామని పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సమీక్షలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి ఎం. లక్ష్మ నాయక్, ఉమ్మడి జిల్లా ఇూఓఓ లు పాల్గొన్నారు.

# పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

**-పి 4 ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు**
**-అంబేద్కర్ స్ఫూర్తితో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి**
**-కృషి, పట్టుదల, సంకల్పం ఉంటే దేన్నయినా సాధించగలం**
**-మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి, మార్చి 2 విజ్ఞాన పత్రిక

పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్ లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో యూపీఎస్సి సివిల్స్ కి ప్రిపేర్ అయ్యే జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులకు మంత్రి ఉచితంగా ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... గత వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిల్ ని నిర్వీర్యం చేసింది. నేడు స్టడీ సర్కిల్ ద్వారా విజయవాడ, విశాఖ, తిరుపతి కేంద్రాలుగా సివిల్స్ కి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తున్నాం. రెసిడెన్షియల్ సివిల్స్ శిక్షణకు అర్హత సాధించలేని అభ్యర్థులకు ఉచితంగా ఆన్ లైన్ శిక్షణ ఇస్తున్నాం. పేద పిల్లలు ఐఏఎస్, ఐపీఎస్ లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుని అంబేద్కర్ స్ఫూర్తితో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి. కృషి, పట్టుదల, సంకల్పం ఉంటే దేన్నయినా సాధించగలం. పి 4 ద్వారా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.



# అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం పంచదార గ్రామంలో 30వ రోజుకు చేరుకున్న దళితుల భూమి పోరాటం

విజ్ఞాన పత్రిక రాంబిల్లి రిపోర్టర్ కోటిని బాబురావు

స్థలం అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గ రాంబిల్లి మండలం పంచదార గ్రామం సర్వేనెంబర్ 2లోని 43. 63 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూడటం దుర్మార్గం 1978 నుండి 31 దళితుల కుటుంబాలు సాగులో ఉన్న ఈ భూమి వారి జీవనాధారం తమ భూములను కాపాడుకోవడానికి గత 30 రోజులు నుండి చిన్న పిల్లలతో సహా దళితుల కుటుంబాలు నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం దారుణం దళితుల భూమి పోరాటానికి మద్దతుగా జూపూడి ప్రభాకర్ ఉంటామని చెప్పడం జరిగింది దళితులు భూమిపై ప్రభుత్వం కన్నెత్తి చూసిన సహించేది లేదు అవసరమైతే మా ప్రాణుల హరిపించి తీర్చుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం అని చెప్పడం జరిగింది ఈ అన్యాయాన్ని ఎదిరించడానికి మాల మహానాడు నాయకులు దళిత సంఘాల నాయకులు వైయస్సార్ పి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు ప్రజాస్వామ్యవాదులు అందరూ అధిక సంఖ్యలో వచ్చి ఈ



కార్యక్రమంలో పాల్గొన్నారు రాంబిల్లి మండలం వైయస్సార్ నాయకులు ప్రజాప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ దివంగుల ఈ భాగం అధ్యక్షుడు రేబాక రాము గూటాల నాగ అప్పలరాజు బుడి బండి అప్పారావు గారపాటి అబద్ధం టీ లోవరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# 46 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు : మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి బ్యూరో : పెండింగ్లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం రైతులకు గొప్ప ఊరట కలిగించిందని వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను దశలవారీ మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో సిపిడిసిఎల్ పరిధిలో 6,593, ఎస్పిడిసిఎల్ పరిధిలో 11,926, ఇపిడిసిఎల్ పరిధిలో 27,594 కనెక్షన్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ కనెక్షన్ల మంజూరుతో రైతులకు సాగునీటి భద్రత లభించి, పంటల దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. గతంలో అనేక కారణాల వల్ల పెండింగ్లో ఉన్న దరఖాస్తులను ఇప్పుడు ప్రభుత్వం పరిష్కరించిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం అవసరమైన మౌలిక వసతులు, విద్యుత్ సరఫరా, సాగునీటి వనరులను మెరుగుపరచడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందన్నారు.



